# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 478 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.01.10.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన యువ క్రికెటర్ తిలక్ వర్మ.




నివాస్ న్యూస్ ప్రతినిధి. హైదరాబాద్.

ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్ పై భారత్ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ. ఈ సందర్భంగా తిలక్ వర్మను సత్కరించి అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డి కి క్రికెట్ బ్యాట్ ను బహూకరించిన తిలక్ వర్మ.

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు.

## నివాస్ న్యూస్ ఛానల్ చైర్మన్ ప్రకాష్ జాదవ్ ను మర్యాదాపూర్వకంగా కలిసిన ప్రకృతి ప్రేమికులు

### మొక్కను బహుమతిగా అందజేసిన కె ఎన్ రాజశేఖర్





నివాస్ న్యూస్ కొత్తగూడెం

భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పట్టణానికి ఓ ప్రైవేటు కార్యక్రమానికి విచ్చేసిన నివాస్ న్యూస్ ఛానల్ చైర్మన్ ప్రకాష్ జాదవ్ ను ప్రకృతి ఆశ్రమం నందు మర్యాదాపూర్వకంగా కలిసిన ప్రధానమంత్రి చే ప్రసంశించబడిన ప్రకృతి ప్రేమికుడు,ప్రకృతి హరిత దీక్షా వ్యవస్థాపక అధ్యక్షులు కె ఎన్ రాజశేఖర్ మరియు ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్. ఈ సందర్భంగా ఆయనకు ఒక మొక్కను అందించి దసరా పండగ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొక్కల రాజశేఖర్ పర్యావరణ పరిరక్షణకు చిన్నారులను పెద్దలను దీక్ష ఇస్తూ..కృషి చేస్తున్నా ఆయనను నివాస్ న్యూస్ ఛానెల్ చైర్మెన్ ప్రకాష్ జాదవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు

## హెచ్1బి వీసాలు లాటరీ వంటివి

నివాస్ న్యూస్ ప్రతినిధి

న్యూయార్క్: అమెరికాలో పనిచేయడానికి వృత్తి నిపుణులకు జారీ చేసే హెచ్1బి వీసాలు 'లాటరీ' వంటివని అమెరికా వాణిజ్య మంత్రి హెూవర్డ్ లుత్నిక్ వ్యాఖ్యానించారు. దాని ద్వారా నిపుణులైన ఉద్యోగులను దేశానికి ఎందుకు రప్పించుకోవాలని ఆయన ప్రశ్నించారు. దానిలో అర్థమేలేదని అన్నారు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరికి ముందు హెచ్1బి వీసా ప్రక్రియలో గణనీయమైన మార్పులు జరుగుతాయని చెప్పారు. చౌకగా లభించే టెక్ కన్సల్టెంట్లు అమెరికాకు వచ్చి వారి కుటుంబాలను కూడా తీసుకురావాలని అనుకోవడం తప్పని న్యూస్ నేషన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. 'వీసా ప్రక్రియలో అనేక రకాల మార్పులు జరగబోతున్నాయి.

## ముగిసిన వేణుగోపాలస్వామి ఆలయ అర్చకుడు - వేణుగోపాల్ చార్యుల పోస్టుమట్టం

### ఆ అర్చకులు మెడలో ఉన్న జపమాల చనిపోయిన తరువాత అర్చకుని చేతిలో ఎందుకు?ఎలా ఉంది?





నివాస్ న్యూస్ గంపలగూడెం : సెప్టెంబర్:30

ఒకప్పుడు తల్లాడ మండలం,మంగాపురం గ్రామ నివాసి వేణుగోపాల్ చార్యులు! నెమలి వేణుగోపాలస్వామి ఆలయ అర్చకునిగా ఎలా అయ్యాడు? ముగిసిన వేణుగోపాలస్వామి ఆలయ అర్చకుడు వేణుగోపాల్ చార్యుల పోస్ట్ మటం! గుడి నుండి మాయమైన అర్చకుడు-శవమై చెరువులో కనిపించాడు! ఈ అర్చకుడు వేణుగోపాల చార్యులు మృతి వెనక ఉన్న రహస్యాలు ఏమిటి? ఒక కోణంలో గుడిలో జరుగుతున్న అవినీతి-అక్రమ ఆరోపణలు జీరునించు కోలేని అరస్థితులే కారణం అనే ఆరోపణలు! మరోవైపు ఇంట్లో భార్య,భర్తలు గొడవపడి ఆత్మ హత్య కు పాల్పడ్డాడు అంటున్న వైనం! మాకు ఎటువంటి గొడవలు లేవు సామరక్షంగానే ఉన్నాము అంటున్న కుటుంబ సభ్యులు! ఆ అర్చకుడు చనిపోయే ముందు రోజులలో-ఆరోజు-అసలు ఏం జరిగింది? ఆ అర్చకుని చేతిలోకి (జప)మాలచనిపోయిన తర్వాత ఆ అర్చకుని చేతిలో ఎందుకు ఉంది?ఎలా ఉంది? ఆ అర్చకుడు నిజముగా నీళ్లలో పడి మృతి చెందాడ? ఆ సమయంలో నీళ్లు త్రాగి చనిపోయినట్లు! పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చిందా?వస్తే దానిలో ఏముంది? అర్చకుడు పూలు వాగులో కలిపే ముందు కాలుజారి నీళ్లలో పడితే జపమాల చేతిలోకి ఎలా వచ్చింది? ఈ అర్చకుని మృతి పలు అనుమానాలకు దారి తీస్తూ ఆశ్చర్యానికి గురి చేస్తున్న రీతి! మరికొన్ని వివరాలతో మరో సంచికలో

## టెట్ కేసులో సుప్రీంలో ఎస్‌టిఎఫ్ఐ రివ్యూ పిటిషన్

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి టెట్ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్‌ను స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) పక్షాన జాతీయ ప్రధాన కార్యదర్శి చావ రవి పేరిట న్యాయవాది సుభాష్ చంద్రబోస్ దాఖలు చేశారని యుటిఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్‌ఎస్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఐదేళ్ల తర్వాత ఉద్యోగ విరమణ పొందే ఉపాధ్యాయులందరూ సర్వీసులో కొనసాగాలంటే తప్పనిసరిగా రెండేళ్లలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఉత్తీర్ణులు కావాలని లేదా ఉద్యోగం నుంచి రిటైర్ కావాలని, ఐదేళ్లలోపు సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులు కూడా ప్రమోషన్ కావాలంటే టెట్ పాస్ కావాల్సిందేనంటూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించాలని రివ్యూ పిటిషన్ దాఖలు చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్‌సిటిఇ, రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా రివ్యూ పిటిషన్లు వేయాలని కోరారు.
















## పాల్వంచ వాసవి క్లబ్ మరియు వనిత వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహావిష్కరణ



**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**
వాసవి క్లబ్,వనిత వాసవి క్లబ్, ఆధ్వర్యంలో టీటీడీ కల్యాణ మండపం రోడ్లో ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం శిధిలం అయిపోయినందువలన కొత్తగా విగ్రహ ఆవిష్కరణ జరిగింది, ఈ విగ్రహ ఆవిష్కరణను ఉభయ జిల్లాల వాసవి వనిత క్లబ్స్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, క్యాబినెట్ సెక్రటరీ గోళ్ల రాధాకృష్ణ, ఆవిష్కరించినారు. మరియు ఇదే కార్యక్రమంలో హైస్కూల్ కి ఒక మైక్రోస్కోప్ కావాలి అని ఉపాధ్యాయుని లు రేపాక పద్మజ, హేమలత మేడం అడిగారు వారికి ఈ కార్యక్రమంలో మైక్రోస్కోప్ కూడా వాసవి వనితా క్లబ్ మరియు వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ సహకారంతో గవర్నర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది మరియు నిరుపేదలకి పది మందికి బతుకమ్మ పండుగ సందర్భంగా10 మందికి ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ కోఆర్డినేటర్ దారా నరసింహారావు సహకారంతో చీరలు, నిత్యవసరుల కిట్లు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు క్యాబినెట్ సెక్రటరీ గోళ్ల రాధాకృష్ణ వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ పెండ్యాల రోజాలక్ష్మి, వాసవి క్లబ్స్ డిప్యూటీ గవర్నర్ నాగ శ్రీలత, వాసవి క్లబ్స్ బాధ్యులు సంక సర్వేష్, సంక రమ, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ గుబ్బాదుర్గ, దారా శంకర్ మాధవి, మౌనిక, రిటైర్డ్ ప్రిన్సిపల్. నరసింహా కుమార్, ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ నాయకులు దారా మల్లికార్జున్,వాసవి క్లబ్స్ జిల్లా జాయింట్ సెక్రటరీస్ రేపాక పద్మజ, వంకధార ఇందిరా జిల్లా క్యాబినెట్ ఆఫీసర్స్ రాజ మనోహర్, కొప్పరపు వీరబాబు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. ఊటుకూర్ మండలం బిజ్వార్ గ్రామం బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి,రైతు బాంధవుడు,అపర భగీరథుడు,జల ప్రదాత,అందరి మేలు కోరే మంచితనం కలిగిన నిండైన వ్యక్తిత్వం,మాటలో మెత్తదనం,మనసేమో నవనీతం,ప్రజాసేవలో ఆదర్శం కలిగిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని గౌడ సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్,జిల్లా నాయకులు రాజశేఖర్ గౌడ్,జగదీష్ గౌడ్ లు మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంమందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడ గీత కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని,గౌడ సంక్షేమం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## దుర్గాష్టమి వేడుకల్లో శ్రీ దుర్గా దేవి ఆలయంలో ఘన సన్మానం






నివాస్ న్యూస్ మేడ్చల్ జిల్లా, దమ్మాయిగూడ సెప్టెంబర్ 30 పవిత్రమైన దేవీ నవరాత్రులు సందర్భంగా, ముఖ్యంగా దుర్గాష్టమి రోజున, దమ్మాయిగూడ శివానందపురి కాలనీలోని శ్రీ దుర్గా దేవి దేవాలయంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా, ఆలయ అభివృద్ధికి సహకరించిన ప్రముఖులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలను తెలిపారు. అనంతరం, అధిక సంఖ్యలో దేవాలయానికి వచ్చిన భక్తులందరికీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీటిలో మేడ్చల్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, మరియు బిజెపి సీనియర్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా పూర్తి చేశారు.నిర్వాహకులు తెలిపారు, ఈ ఉత్సవాలు భక్తులలో భక్తి భావాన్ని, ఆధ్యాత్మిక ఉల్లాసాన్ని మరింత పెంచినట్లు

## వరద ఉధృతి వల్ల నీట మునిగిన ప్రాంతాలను సందర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. కృష్ణమండలం.నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కలెక్టర్ కి ఫోన్ చేసి మంత్రిగారు చెప్పడం జరిగింది. కర్ణాటక రాష్ట్రంలో క్లౌడ్ బరెస్ట్ వల్ల కృష్ణానది ఉగ్రరూపం దాల్చింది.ఈ నేపథ్యంలో వరద నీటిని కిందికి వదలటంతో మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండలంలోని వాసవినగర్,కుసుమూర్తి,ఎస్కె పల్లి,తంగిడి, హిందూపూర్, కుసుమూర్తి,మారుతి నగర్ ప్రాంతాలు నీట మునిగాయి.వరద ఎక్కువగా వస్తుందని సమాచారం అందుకున్న మంత్రి వాకిటి శ్రీహరి అధికారులు అందరిని ముందుగానే అలెర్ట్ చేసి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. మంగళవారం రోజు ముంపు ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పర్యటించి పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2008-09 సంవత్సరంలో భారీ వరద వచ్చింది.ఆ తర్వాత మళ్ళీ ఇప్పుడే ఆ స్థాయిలో వరద రావడం జరిగింది.దాదాపుగా 6.5 క్యూసెక్కులకు పైగా వరద నీరు కిందికి రావడం జరిగింది.అన్ని శాఖలను సమన్వయం చేసి ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఎలాంటి నష్టం జరుగలేదు.అయిన సరే ప్రజలు అందరు జాగ్రత్తగా ఉండాలి.ముఖ్యంగా యువత ఏం అవుతుందని ఏమరుపాటుగా ఉండకూడదు.ప్రభావిత ప్రాంతాల ప్రజలను అందరిని గుడే బల్లూరు ప్రభుత్వ పాఠశాల, మేరి పాఠశాలల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆశ్రయం కల్పించారు.వరదల వల్ల పంట నష్టం బాగా జరిగింది.వరద తగ్గిన తరువాత నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ కు ఎమ్మార్వోకు ఆదేశించారు.నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుంది అన్నారు.

## డిడి ట్రైబల్ వెల్ఫేర్ (ఎఫ్ ఏ సి )గా జి.అశోక్ బాధ్యతలు స్వీకరణ





**నివాస్ న్యూస్ భద్రాచలం**
ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు భద్రాచలం ఐటిడిఏ విద్యాశాఖ విభాగంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ (పూర్తి అదనపు బాధ్యతలు)గా జి. అశోక్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం పదవీ విరమణ పొందిన మణెమ్మ స్థానంలో అదనపు బాధ్యతలు చేపట్టిన అశోక్, 2012లో ఉట్నూర్ ఐటిడిఏలో ఏటిడిఓగా సేవలు ప్రారంభించి, అనంతరం ఖమ్మం, నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూరు ఐటిడిఏలో డిటిడిఓ, పిఓగా పనిచేశారు. ప్రస్తుతం భద్రాచలం ఏటిడిఓ, పీసా విభాగంలో విధులు నిర్వహిస్తూ డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. గిరిజన విద్య సంక్షేమం కోసం శాయశక్తులా కృషి చేస్తానని, సిబ్బంది సహకారం అందించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం సిబ్బంది పర్యవేక్షకుడు కృష్ణార్జున, పోశాలు, రామకృష్ణారెడ్డి, నారాయణ,రమణమూర్తి, ప్రసాద్,రంగయ్య,చలపతి, ప్రసాద్,జానీ,మాధవి,శ్రీధర్, అశోక్,పాండు,సురేష్,సాయి ప్రణయ్,నర్సింహా రావు,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రజలకు మరో గుడ్ న్యూస్

### ఎన్టీఆర్ బేబీ కిట్లో అదనంగా 2 వస్తువులు




**ఎన్టీఆర్ బేబీకిట్ పథకం**



**అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**
ఏపీ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించిన వారికి ఉచితంగా అందిస్తున్న 'ఎన్టీఆర్ బేబీ కిట్'లో అదనంగా రెండు వస్తువులను చేర్చింది. ఫోల్డబుల్ బెడ్, బ్యాగును అదనంగా చేర్చాలని సీఎం చంద్రబాబు ఆదేశించడంతో వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఎన్టీఆర్ బేబీ కిట్లో ఇప్పటికే 11 వస్తువులు అందిస్తుండగా ఇప్పుడు ఆ సంఖ్య ఇప్పుడు 13కి చేరింది. ఒక్కో కిట్ ధర రూ.1,954కి పెరిగింది.

## రామాలయ భజన మందిరం గ్రౌండ్ నందు సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి

**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**
దసరా పండుగ సందర్భంగా సద్దుల బతుకమ్మ వేడుకలు శ్రీ సీతారామాలయ భజన మందిరమ్ గ్రౌండ్ నందు చాలా ఉత్సాహభరితంగా జరిగాయి.పాల్వంచ పట్టణ మహిళలందరూ కూడా ఈ బతుకమ్మ వేడుకలలో భక్తితో రకరకాలుగా బతుకమ్మలను తయారుచేసి శ్రీ సీతారామాలయ భజన మందిరం గ్రౌండ్ కు వచ్చి బతకమ్మ పాటలు పాడి నృత్యాలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ మాజీ ధర్మకర్త చలవాది ప్రకాష్ మాట్లాడుతూ దసరా అంటేనే సద్దుల బతుకమ్మ అంటేనే తెలంగాణ సాంప్రదాయం గుర్తుకు వస్తుంది.తెలంగాణ ఆడపడుచులకి ఒక వరం లాంటిది అంత ఉత్సాహంగా ఈ పండుగను చేసుకుంటారు. అందుకే అన్ని విదాలుగా మహిళలందరికీ కావలసిన ఏర్పాట్లు చేశామని మహిళలు భక్తితో తయారుచేసిన తీసుకువచ్చిన బతుకమ్మ లలో కొన్నింటిని సెలెక్ట్ చేసి నాలుగు వెండి ప్రైజ్ లు ఐదు చక్కటి ఫ్యాన్సీ మోడల్ చీరలను నిర్వాహకులు అందించారు. పెండ్యాల రోజాలక్ష్మి చలవాది రాజ్యలక్ష్మి , దోమల సుజాత ఆధ్వర్యంలో బతుకమ్మ లను ను సెలెక్ట్ చేసినారు. వచ్చిన భక్తులకి తీర్థప్రసాదాలు,మంచినీళ్లు, లైటింగ్, డిజె సౌండ్స్ అన్ని ఏర్పాట్లు చేశాము అని తెలిపారు.ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి రజినికుమారి,ఆలయ మాజీ చైర్మన్ మెక్ వెంకటేశ్వరరావు,బుడగం రవి,లక్ష్మీపతి,దోమల కిషోర్ ఆధ్వర్యంలో మంచిగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఆడెపు



నాగరాజు, చిరునోముల ప్రసాద్, గుబ్బ దుర్గ,మాలె రాజేష్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్‌సంక సర్వేష్ వనిత వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సంక రమ మరియు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో దసరా పూజలు ఘనంగా






నివాస్ న్యూస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, నాగారం సెప్టెంబర్ 30: దసరా పండుగ సందర్బంగా విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలో విద్యుత్ శాఖ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఉజ్వలంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ ప్రతిమ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం సిబ్బందితో పండుగ శుభాకాంక్షలు పంచుకున్నారు. కార్యక్రమంలో డి.ఈ. లింగయ్య గౌడ్, ఏ.డి. నందకిషోర్, నాగారం ఏ.ఈ. రాజేంద్రప్రసాద్, కీసర ఏ.ఈ. మురళీకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు. పూజ అనంతరం సిబ్బందితో సౌహార్ద వాతావరణంలో పండుగను ఆనందంగా జరుపుకున్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది కలిసి దసరా పండుగను జరుపుకోవడం ద్వారా ఐక్యత, ఉత్సాహం మరింతగా పెరిగిందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## గోపికృష్ణ కాలనీలో శరన్నవరాత్రి వైభవం : సరస్వతి పూజ, విద్యాదానం, మహా చండీ హోమం





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం, సెప్టెంబర్ 30 నాగారం మున్సిపల్ 20వ వార్డులోని గోపికృష్ణ కాలనీ పరిధిలో జై భవానీ సేవ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకలు కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు ఉత్సవాలలో భాగంగా, ప్రత్యేకంగా అలంకరించిన సరస్వతి దేవికి వేదబ్రహ్మలచే శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. వందలాది మంది ఆడపడుచులు ఉత్సాహంగా పాల్గొన్న సామూహిక కుంకుమార్చనతో వేదిక భక్తిరసంతో నిండిపోయింది.

సంగీత సేవ, విద్యాదానం విద్యా, జ్ఞానప్రదాతగా భావించే సరస్వతి దేవిని ఆరాధిస్తూ, శ్రీమతి సునీతా వెంకట శర్మ గారి బృందం ఆధ్వర్యంలో "వీణావాణి" సంగీత సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులైన బాలబాలికలకు పెన్నులు, పుస్తకాలు అందజేయడం విశేష ఆకర్షణగా నిలిచింది. ప్రతిరోజూ భక్తులందరికీ అన్నప్రసాదం ఏర్పాటు చేసి నైవేద్యం అందజేస్తున్నారు.

మహా చండీ హోమం ఉత్సవాల ముఖ్య భాగంగా నవ అగ్నిహోత్ర సహిత మహా చండీ హోమం సామూహికంగా నిర్వహించబడింది. ఈ వేడుకల్లో కాలనీ వాసులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, ఉత్సవాలను మరింత వైభవోపేతంగా తీర్చిదిద్దారు. ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి, సాంస్కృతిక విలువలకు ప్రతీకగా నిలుస్తున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## నాగారం మున్సిపాలిటీ పరిధిలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా





నివాస్ న్యూస్ మేడ్చల్ జిల్లా నాగారం సెప్టెంబర్ 30 నవరాత్రి పర్వదినాలను పురస్కరించుకొని, నగర్ మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి ఓయూ కాలనీ మరియు ఎస్.వి. నగర్ లో విశేష ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారి దర్శనం పొందుతూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ ఉత్సవాల్లో నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మరియు మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం అందించారు. వారు భక్తులతో సాన్నిధ్యం వహిస్తూ అమ్మవారి దర్శనం చేసి, పూజా కార్యక్రమాలను ఘనంగా పూర్తి చేశారు. స్థానిక నిర్వాహకులు,

భక్తులు, మరియు స్థానిక సంఘాలు కలిసి ఉత్సవాలను జానపద శైలిలో నిర్వాహించగా, వాతావరణాన్ని ఆధ్యాత్మిక ఉల్లాసంతో నింపినట్లు సమాచారం. భక్తులు ఈ కార్యక్రమాన్ని అత్యంత సంతోషకరంగా, స్ఫూర్తిదాయకంగా అనుభవించినట్లు చెప్పారు.

## చిరంజీవి మహమ్మద్ మహేరాకు ప్రకృతి హరిత దీక్షగా అందించిన కె ఎన్ రాజశేఖర్.

ప్రకృతి హరిత దీక్ష భావితరాలకు రక్ష... కె.యన్.రాజశేఖర్ బొకేలు వద్దు మొక్కలే ముద్దు..



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

దసరా నవరాత్రుల సందర్భంగా సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ వర్క్‌షాప్ పెద్దమ్మతల్లి వనదుర్గామాత ఆలయా అమ్మవారిని వన దుర్గా మాతగా అలంకరించి పూజలు నిర్వహించారు. 2019 సంవత్సరం నుంచి ప్రతి పండుగ సందర్భంలో దేవుని పూజ అనంతరం మొక్కలను ప్రతిష్టించి,అనంతరం భక్తులకు నాటేందుకు అందజేస్తూ వస్తున్నాని ప్రకృతి ప్రేమికుడు, ప్రకృతి హరిత దీక్షుడు, గ్రీన్ మోటార్ వెహికల్ గార్డెన్ వ్యవస్థాపకులు మన్ కి బాత్ లో ప్రధానమంత్రి చే ప్రసంశించబడిన కె ఎన్. రాజశేఖర్ తెలిపారు. మంగళ వారం వన దుర్గామాత పూజలో మొక్కలతో పాటు జీడి, మామిడి వంటి వివిధ రకాల గింజలను సమర్పించారు. వాటిని డి.ఎల్.ఆర్. కార్మికురాలు ఎం.డి. ముంతాజ్ మనుమరాలు చిరంజీవి మహమ్మద్ మహేరాకు ప్రకృతి హరిత దీక్షగా అందించి 5 జీడిమామిడి గింజలు ఇచ్చారు. ఆ చిన్నారి ఈ గింజలను 132 కెవి సబ్ స్టేషన్ ప్రాంగణంలో నాటింది. గతంలో కూడా అదే చిన్నారి చేత సింధూరం మొక్కను నాటించినట్లు మొక్కల రాజశేఖర్ తెలిపారు.

## పుట్టినరోజు నాడు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి

పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ కృషి చేయాలి



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

పుట్టినరోజు నాడు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని సందేశమిస్తూ సింగరేణియన్ ప్రకృతి హరిత దీక్షుడు మాటూరి మహావిష్ణు మూర్తి పుట్టిన రోజు సందర్భంగా మంగళ వారం స్థానిక వన దుర్గామాత ఆలయ ప్రాంగణంలో చిరంజీవి ఎం.డి. మహేర్ మామిడి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.భద్రాద్రి జిల్లాలో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రకృతి హరిత దీక్ష, గ్రీన్ మోటార్ వెహికల్ గార్డెన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.ఎన్. రాజశేఖర్ సూచనల మేరకు చిన్నారులు మొక్కలు నాటాలని సంకల్పించారు. అనంతరం మహా మూర్తి మిత్రబృందం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియా జాతీయ పర్యావరణ పరిరక్షణ అవార్డు గ్రహీత బాలు నాయక్‌తో పాటు సంపత్, కుమార్,ఎం.రవి,టి.బాలాజీ, కిరణ్,శివ,రహీం,మహబూబ్, సంజయ్,నాగేంద్రబాబు, సుధీర్,మోహన్,అశోక్, పెద్దబాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాకు పెద్దన్న.. దేశంలో సంస్కరణల అమలుకు శ్రీకారం చుట్టారు.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

ప్రగతిశీల భావాలతో ముందుకు నడిచే నాయకుడు.. హై టెక్నాలజీ వినియోగంతో సమర్థపాలన అందిస్తున్నారు. ఎప్పటికప్పుడు కొత్త ఆవిష్కరణలు ఆలోచనతో పాలన సాగించడం చంద్రబాబు తత్వం. గతంలో హైటెక్ సిటీ నిర్మించారు.. ఇప్పుడు అమరావతి నిర్మిస్తున్నారు. 3 పారిశ్రామిక సిటీలు ఏర్పాటవుతున్న ఏకైక రాష్ట్రం ఏపీ.. అందమైన నగరాల్లో విశాఖ కూడా ఒకటి. విశాఖలో జరిగే సీఐఐ సమ్మిట్‌కు తరలిరండి.. ఏపీలో పెట్టుబడులు పెట్టండి : కేంద్రమంత్రి పీయూష్ గోయల్

## ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన అతి పెద్ద బతుకమ్మ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ని, అధికారులను అభినందించారు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన బతుకమ్మ వేడుక అతిపెద్ద బతుకమ్మగా, అతిపెద్ద జానపద సంప్రదాయ నృత్యంగా గిన్నిస్ వరల్డ్ రికార్డు నమోదు చేసుకుంది. ఈ నేపథ్యంలో మంత్రి , పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ గారు, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ వల్లూరు క్రాంతి గారు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి గారిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## దేశం నుంచి దావోస్ వెళ్తున్న నాయకుల్లో నేను ముందుంటాను.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

ఏపీకి వెయ్యి కిలోమీటర్ల మేర తీర ప్రాంతం కలిసి వచ్చే అంశం. ఏపీలో ప్రతి 50 కి.మీ.లకు ఒక పోర్టు ఏర్పాటు చేయాలనేది ఆలోచన. రాష్ట్రంలో మరిన్ని విమానాశ్రయాలు నిర్మించబోతున్నాం. ఉత్తమమైన లాజిస్టిక్స్‌కు కేంద్రంగా ఏపీని చేయాలనేది ఆలోచన. సులభతర వాణిజ్యం నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ ముందుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఎప్పుడూ ఆకర్షిస్తూ ఉండాలి. ఆదాయం సృష్టించడం ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందుతాయి, తద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. 2024-25 ఏడాదిలో 8.25 వృద్ధిరేటు సాధించాం. ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే పలు పాలసీలు తీసుకువచ్చాం : సీఐఐ సదస్సు కర్టెన్ రైజర్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

## ఆసియా కప్ -2025 లో భారత జట్టును విజేతగా నిలపడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన యువ క్రికెటర్ తిలక్ వర్మను ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అభినందించారు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

హైదరాబాద్ చేరుకున్న తిలక్ వర్మ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను, కోచ్ సలాం బయాష్‌ను ముఖ్యమంత్రి సత్కరించారు. తిలక్ వర్మ తన క్రికెట్ బ్యాట్‌ను ముఖ్యమంత్రి కి బహూకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి , తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి తో పాటు ఉన్నతాధికారులు ఉన్నారు.

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న







**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

అమ్మవారి కరుణాకటాక్షాలే మనకందరికీ శ్రీరామరక్ష అని అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని పాల్వంచ పట్టణం ఒడ్డు గూడెం లోని ముత్యాలమ్మ తల్లి దేవాలయ నిర్వాహకులు కొలవెన్ను దుర్గారావు అన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రుల సందర్భంగా పాల్వంచ లోని ఒడ్డుగూడెం లో గల ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం లో సుమారు 1400 మందికి అన్నసంతర్పణ జరిగింది. ఈ కార్యక్రమంలో అచ్యుత్ అయ్యగారు కమిటీ సభ్యులు మహిళా భక్త బృందం చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల సంక్షేమానికి రాచకొండ పోలీసుల 'మన సంరక్షణ' కార్యక్రమం ఘన స్పందన పొందుతోంది







నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా, కీసర : సెప్టెంబర్ 30 వృద్ధుల సంక్షేమం, భద్రత కోసం రాచకొండ పోలీస్ కమిషనరేట్ చేపట్టిన 'మన సంరక్షణ' కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోంది. పోలీస్ కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఆదేశాల మేరకు కీసర పోలీసులు చురుకుగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.మంగళవారం, కీసర సీఐ ఆంజనేయులు స్థానిక సీనియర్ సిటిజన్స్‌ను స్వయంగా కలిశారు. వృద్ధుల యోగక్షేమాలు తెలుసుకుని, ఎదుర్కొంటున్న సమస్యలను సావధానంగా విన్నారు. వారికి అవసరమైన అన్ని రకాల సేవలను అందించేందుకు పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఆయన హామీ ఇచ్చారు.తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం చట్ట విరుద్ధం సీఐ ఆంజనేయులు హెచ్చరికిస్తూ, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) చట్టం 144 ప్రకారం, వృద్ధులను ఆలనాపాలనా చేయకపోవడం, ఆహారం అందించకపోవడం లేదా వేదనకు గురిచేయడం చట్టపరంగా కఠిన చర్యలకు దారితీస్తుందని స్పష్టం చేశారు.

సీనియర్ సిటిజన్స్ గౌరవప్రదమైన జీవితం గడపడానికి పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని హామీ ఇచ్చారు.వృద్ధుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పోలీసులు సంప్రదించాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు కూడా పాల్గొన్నారు.

## శివానందపురి కాలనీ లో నవరాత్రుల సందర్భంగా శ్రీ కనక దుర్గ దేవి ఆలయంలో చండి హెూమం ఘనంగా









నివాస్ న్యూస్ మేడ్చల్ జిల్లా, దమ్మాయిగూడ : సెప్టెంబర్ 30 నవరాత్రుల పర్వదినాల్లో భాగంగా, దమ్మాయిగూడ శివానంద పురి కాలనీ లోని శ్రీ కనక దుర్గ దేవి ఆలయం లో ప్రత్యేకంగా చండి హెూమం నిర్వహించబడింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి భక్తులు, పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రెసిడెంట్ సత్యనారాయణ రాజు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, రమేష్ గౌడ్, పెద్ది రాజు, కృష్ణా రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొని ఆలయానికి వచ్చిన పుర ప్రముఖులను ఘనంగా సత్కరించారు. హెూమ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందినట్లుగా, ఆలయ వాతావరణం ఉత్సాహభరితంగా కొనసాగింది. నిర్వాహకులు, భక్తులు కలిసి ఈ పండుగను మరింత విశిష్టంగా జరిపినట్లు తెలిపారు.

## ఒకవైపు మారణకాండ.. మరోవైపు శాంతిసూక్తులు

వాషింగ్టన్ : గాజాలో పాలస్తీనియన్లను లక్ష్యంగా చేసుకుని రెండేళ్లుగా మారణకాండ సాగిస్తున్న ఇజ్రాయిల్‌కు అండదండలు అందిస్తున్న అమెరికా ఇప్పుడు శాంతిసూక్తులు వల్లెవేస్తోంది. 20 సూత్రాలతో 'గాజా శాంతి ప్రణాళిక' అమెరికా అధ్యక్షులు ట్రంప్ వెల్లడించారు. గాజాలో విచక్షణారహిత దాడులకు స్వస్తి పలకడంతో పాటు హమాస్ వద్ద బందీలుగా ఉన్న వారిని విడిపించేందుకు అలాగే భవిష్యత్తులో పాలస్తీనా అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేసేందుకు ఈ ప్రణాళిక ప్రతిపాదించిందని ట్రంప్ చెప్పారు. శ్వేతసౌధంలో ఇజ్రాయిల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహూతో సోమవారం చర్చలు జరిపిన అనంతరం ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాలు వెల్లడించారు. దాడులకు ముగింపు పలికినందుకు, మానవతా సాయాన్ని అందించినందుకు, గాజా పునర్నిర్మాణానికి హామీ ఇచ్చినందుకు ప్రతిగా హమాస్ లొంగిపోవాలని ట్రంప్ అన్నారు. ఆయుధాలను కూడా అప్పగించాలన్నారు. ఒకవేళ ఈ ఒప్పందాన్ని తిరస్కరించినట్లైతే సైనిక చర్యను ఎదుర్కోవాల్సి వుంటుందని ట్రంప్ బెదిరింపులకు దిగారు. ఈ ప్రణాళికపై సంతకాలు జరిగిన 72 గంటల్లోగా మిలటరీ ఆపరేషన్ నిలిచిపోతుందని ప్రకటించారు.

## ఆస్తి కోసం ప్రియునితో కలిసి హత్య

గుంటూరు జిల్లా ప్రతినిధి : ఆస్తి కోసం తన ప్రియుడుతో కలిసి భర్తను హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించిన ఘటన మేడికొండూరు మండలంలో ఆలస్యంగా వెలుగుచూసింది. సిసిటివి, సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేసును పోలీసులు ఛేదించారు. దీనిపై వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందాల్ మంగళవారం వెల్లడించారు. గుంటూరు రూరల్ మండలం పెదపలకలూరు గ్రామానికి చెందిన చెన్నంశెట్టి గోవిందరాజు అనే ఆటో డ్రైవర్ గతనెల 19న తెల్లవారుజామున 4 గంటలకు పేరేచర్ల-పెదపలకలూరు రోడ్డులో తేజ గార్డెన్స్ సమీపంలో తారు రోడ్డుపై చనిపోయి పడి ఉండగా మృతుని తండ్రి సూర్యనారాయణ, అతని బంధువులకు అనుమానం వచ్చి మేడికొండూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# మంగళవారం ఢిల్లీకి ఏపీ సీఎం చంద్రబాబు

### విశాఖ సదస్సుకు పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

ఉదయం 10.15 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి బయల్దేరి మధ్యాహ్నం 12.50 గంటలకు అక్కడికి చేరుకుంటారు. నవంబరు 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి విశాఖలో నిర్వహిస్తున్న భాగస్వామ్య సదస్సుకి పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఐఐ కర్టెన్రైజర్ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొంటారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతా రామన్ తో సీఎం భేటీ అవుతారు. రాత్రి ఢిల్లీలోనే బస చేస్తారు.

# న్యూఢిల్లీలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

ఏరోస్పేస్ దిగ్గజం ఎయిర్ బస్ ఛైర్మన్ రెనీ ఒబెర్మన్, సౌత్ ఏషియా ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఎయిర్ బస్ ఆధారిత ప్రపంచస్థాయి ఏరోస్పేస్ మ్యానుఫాక్చరింగ్ ఫెసిలిటీతో పాటు దీనికి అనుబంధంగా టైర్-1, టైర్-2 సరఫరాదారుల సహ ఉత్పత్తి యూనిట్ల రూపంలో కలిసి పనిచేసేలా ప్రతిపాదనను మంత్రి లోకేష్ వారి ముందుంచారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన యువ క్రికెటర్ తిలక్ వర్మ.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్ పై భారత్ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ. ఈ సందర్భంగా తిలక్ వర్మను సత్కరించి అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కి క్రికెట్ బ్యాట్ ను బహూకరించిన తిలక్ వర్మ. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు.

# రాష్ట్రంలో ఇకపై అన్ని ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుంది



**హైదరాబాద్ నివాస్ సెప్టెంబర్ 30**

స్థానిక సంస్థల ఎన్నికలు అత్యవసరమని అవి జరిగితేనే కేంద్రం నుంచి నిధులు వస్తాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్రావు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఇటీవల ప్రభుత్వంగా జారీ చేసిన జీవోను స్వాగతిస్తున్నామనీ, తమ పార్టీ మొదటి నుంచి దీనికి మద్దతు ఇస్తుందని తెలిపారు. ఎన్నికలు జరగకుండా ప్రభుత్వం సాకులతో కాలయాపన చేసినట్లుగా విమర్శించారు. ఇకపై రాష్ట్రంలో అన్ని ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందన్నారు.

# అమరావతి ఇవాళ్టి నుంచి అక్టోబర్ 19వరకు రాష్ట్రంలో జి ఎస్ టి ఉత్సవ్.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

జి ఎస్ టి ప్రయోజనాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయం. సూపర్ జి ఎస్ టి-సూపర్ సేవింగ్స్ పేరిట కూటమి ప్రభుత్వం కార్యాచరణ. జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ అంతటా విస్తృత ప్రచారంచేసేలా ప్రణాళిక. అక్టోబర్ 19 వరకు వేర్వేరు థీమ్స్ తో ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ. జీఎస్టీ 2.0 ప్రయోజనాలను ప్రజలకు వివరించాలన్న సీఎం చంద్రబాబు. ఏపీవ్యాప్తంగా 65వేల సమావేశాలు నిర్వహించాలని చంద్రబాబు సూచన. అక్టోబర్ 18న క్షేత్రస్థాయిలో జీఎస్టీ ప్రచారం ముగింపు. అక్టోబర్ 19న జిల్లాకేంద్రాల్లో షాపింగ్ ఫెస్టివల్, సాంస్కృతిక కార్యక్రమాలు.

# తిలక్ కుర్మ ఇచ్చిన బ్యాడ్ తో సందర్శిస్తున్న సీఎం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

ఇండియన్ క్రికెటర్ తిలక్ వర్మ ఇచ్చిన బ్యాట్‌తో సందడి చేసిన రేవంత్ రెడ్డి

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల వివరాలు

మొత్తం ఓటర్లు 3,99,000

పురుష ఓటర్లు 2,07,382

మహిళా ఓటర్లు 1,91,593

ట్రాన్స్‌జెండర్ ఓటర్లు 25 మంది

యువ ఓటర్లు (18%-%19 సంవత్సరాలు)

6,106 మంది

వృద్ధులు (80 ఏళ్ల పైబడిన వారు)

2,613 మంది

దివ్యాంగ ఓటర్లు

1,891 మంది (519 మంది చూపు లేనివారు, 667 మంది శారీరక వైకల్యం, 311 మంది

వినికిడి/మాట లోపం, ఇతర వైకల్యం 722 మంది)

విదేశీ ఓటర్లు

95 మంది

సెప్టెంబర్ 2వ తేదీన విడుదల చేసిన ప్రాథమిక జాబితాలో 3,92,669 ఓటర్లు ఉండగా.. సవరణల అనంతరం కొత్తగా



6,976 మంది ఓటర్లు చేరగా.. 663 మంది ఓటర్ల తొలగింపు

# పెట్టుబడులను ఆకర్షించడంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది ఢిల్లీలో సీఎం చంద్రబాబు

### ఢిల్లీలో సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమం
### కేంద్రమంత్రి పియూష్ గోయల్ తో కలిసి హాజరైన సీఎం చంద్రబాబు
### పెట్టుబడులకు భారత్‌లో ఏపీనే బెస్ట్ అన్న సీఎం
### నవంబర్‌లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు
### పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి ఆహ్వానించిన చంద్రబాబు

ఢిల్లీ/ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30 భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. గతంలో ఉన్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' స్థానంలో తాము 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అనుసరిస్తూ పరిశ్రమలకు శరవేగంగా అనుమతులు మంజూరు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు.

నవంబరు 14, 15వ తేదీల్లో విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "విశాఖలో నిర్వహించే 30వ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం. నవంబరు 14, 15వ తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు జరుగుతుంది. పరిశ్రమలకు అనువుగా ఉండేలా లాజిస్టిక్స్ ను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారుల నిర్మాణం చేపడుతున్నాం. సంపద సృష్టికి పెట్టుబడులు రావాలి, సంపద సృష్టిస్తేనే పేదరికాన్ని నిర్మూలించగలం.

ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 రూపొందిస్తే.. మేం స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన చేశాం. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటమే స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం. దీని కోసం 10 సూత్రాలను ఆధారంగా చేసుకుని పనిచేస్తున్నాం. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రొడక్ట్ పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నాం. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం... పీ4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం. స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరోస్పేస్ సిటీలను ఏపీలో ఏర్పాటు చేస్తున్నాం" అని సీఎం చెప్పారు.




2026 జనవరి నాటికి ఏపీ రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ పనిచేయటం ప్రారంభిస్తుంది. ఆ తదుపరి రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్ పరికరాలను కూడా ఉత్పత్తి చేసే దశకు చేరుకుంటాం. 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పనిచేస్తోంది. పనిచేసే యువత భారత్ కు ఉన్న అతిపెద్ద వనరు. ఇదే దేశాభివృద్ధికి కీలకం. పునరుద్పాదక విద్యుత్ రంగంలో 500 గిగావాట్లను దేశంలో ఉత్పత్తి చేయాలని నిర్దేశిస్తే...అందులో ఏపీలోనే 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం పెట్టుకున్నాం.

ఏపీ సోలార్, పంప్డ్ ఎనర్జీ, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసేలా ప్రాజెక్టులు చేపట్టాం. ఈ ప్రాజెక్టుల ద్వారా దేశ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా ఏపీని తయారు చేస్తాం. భారత కర్బన ఉద్గారాల రహిత ప్రయాణంలో కీలక భాగస్వామిగా ఏపీ ఉంటుంది." అని ముఖ్యమంత్రి వివరించారు.

ఇదే మాకున్న బలం!

తీర ప్రాంతంలో ప్రపంచ ప్రమాణాలతో పోర్టులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం చేస్తున్నాం. అడ్వాన్స్డ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తాం, రైతులకు లబ్ధి కలిగేలా బిగ్ టెక్ కంపెనీలకు ఏపీ కీలక స్థానంగా మారుతోంది. సెమీకండక్టర్లు, ఇతర ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులతో గ్లోబల్ టెక్ పవర్ హౌస్ గా భారత్ మారుతుంది. సహజ పర్యాటక ప్రాంతాలు ఏపీకి ఉన్న అతిపెద్ద వనరు, విద్య, వైద్య రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి.

విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. అమెరికా తర్వాత ఇదే రెండో అతిపెద్ద కేంద్రం అవుతుంది. ఏపీలో మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఓసారి ఏపీని సందర్శించిన తర్వాతే పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిస్తున్నాను. పెట్టుబడులను ఆకర్షించటంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది. ఐటీ రంగంతో హైదరాబాద్ ను అభివృద్ధి చేసి అత్యుత్తమ నివాస నగరంగా మార్చాం. ప్రస్తుతం అమరావతి నగరాన్ని గ్రీన్ సిటీగా నిర్మాణం చేస్తున్నాం. అమరావతి సమీపంలో ప్రస్తుతం రోజుకు 7 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది.

కృష్ణా- గోదావరి నదులను అనుసంధానించాం. ఈ ఏడాది ఈ రెండు నదుల నుంచి 5 వేల టీఎంసీల నీరు సముద్రంలో కలిసింది. ప్రపంచంలోని అత్యధిక తలసరి ఆదాయం కలిగిన వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ నుంచే ఉన్నారు. సుస్థిరమైన ప్రభుత్వాలు.. సుస్థిరమైన విధానాలు దేశంలో, రాష్ట్రంలో ఉన్నాయి" అని సీఎం చంద్రబాబు చెప్పారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ సహా వివిధ దేశాల రాయబారులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు.

# మంగళవారం ఢిల్లీ పర్యటనకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్!

### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో భేటీ కానున్న సీఎం చంద్రబాబు
### అక్టోబర్ 16న కర్నూలులో జరగనున్న జీఎస్టీ 2.0 కార్యక్రమానికి ప్రధానిని ఆహ్వానించనన్న సీఎం
### ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోనూ సమావేశమయ్యే అవకాశం
### సీఐఐ సమావేశంలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు

**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌ల ఢిల్లీ పర్యటన ఖరారు అయింది. ఈరోజు (మంగళవారం) ఉదయం వారు ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో వారు కేంద్ర నేతలతో కీలక భేటీ కానున్నారు.

ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యే అవకాశం ఉందని సమాచారం. అక్టోబర్ 16వ తేదీన కర్నూలులో జరగనున్న జీఎస్టీ 2.0 కార్యక్రమానికి ప్రధాని మోదీని అధికారికంగా ఆహ్వానించనున్నారు. అలాగే కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. ఈ భేటీలో రాష్ట్రానికి అవసరమైన



ఆర్థిక మద్దతు, ప్రాజెక్టులపై చర్చ జరిగే అవకాశం ఉంది ఈ పర్యటనలో ముఖ్యమంత్రి సీఐఐ సదస్సులో పాల్గొననున్నారు.

# డీఎస్సీ కొత్త టీచర్లకు 3 నుంచి శిక్షణ

ఆంధ్రప్రదేశ్ నివాస్య సెప్టెంబర్ 30

డీఎస్సీ-2025లో ఎంపికయిన ఉపాధ్యాయులకు అక్టోబరు 3 నుంచి 10 వరకు శిక్షణ నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. వీరికి పోస్టింగ్లు ఇచ్చేందుకు 9, 10 తేదీల్లో వెబ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. అకడమిక్ కేలండర్, హ్యాండ్బుక్ తదితర మెటీరియల్ అందిస్తారు. మరో విడత ఏప్రిల్ 25 నుంచి మే 5 వరకు శిక్షణ తరగతులు ఉంటాయి. పంచాయతీ కార్యదర్శులు, కానిస్టేబుళ్లుగా పని చేస్తూ డీఎస్సీకి ఎంపికైన తమకు శిక్షణకు హాజరు కావడానికి ఆయా విభాగాలు సెలవులు మంజూరు చేయడం లేదని పలువురు




అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోస్టింగ్ ఇచ్చినప్పటి నుంచే విధుల నుంచి రిలీవ్ చేస్తామని చెబుతున్నా రని, విద్యాశాఖ మాత్రం తప్పనిసరిగా శిక్షణకు హాజరు కావాలని ఆదేశిస్తోందని పేర్కొన్నారు.

# ఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాతో సీఎం చంద్రబాబు



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి, సంక్షేమం గురించి సీఎం వివరించారు. అమిత్ షాను కలిసిన వారిలో కేంద్రమంత్రులు, ఎంపీలు ఉన్నారు.

# రచయిత, ఉద్యమకారుడు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ గోరటి వెంకన్నకు గౌరవ డాక్టరేట్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

అంబేద్కర్ విశ్వవిద్యాలయం 26వ స్నాతకోత్సవంలో పాల్గొని, గోరెటి వెంకన్నకు గౌరవ డాక్టరేట్ అందించిన గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ సాహిత్య విభాగంలో గోరటి వెంకన్న చేస్తున్న సేవను గుర్తించి గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించిన అంబేద్కర్ విశ్వవిద్యాలయం.

# దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడా తిలక్ వర్మ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

హైదరాబాద్‌ఆసియా కప్ ఫైనల్ హీరో తిలక్ వర్మ లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వచ్చారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో ముచ్చటించారు. అనంతరం తిలక్ మీడియాతో మాట్లాడారు. "ప్రతి మ్యాచ్‌లో మా వ్యూహాలు మార్చుకుంటూ గెలుపు కోసం కృషి చేశాం. అందరం సమష్టిగా కష్టపడ్డాం. చాలా ఒత్తిడిలోనే నేను బ్యాటింగ్ చేశాను. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతోనే ఆడాను" అని వివరించారు.

# కేంద్ర మంత్రిత్వ నిర్మల సీతారామన్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి భేటీ



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు . సీఎం వెంట కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , ఎంపీలు, రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్ లి.

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం సజ్జనార్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

హైదరాబాద్ నూతన పోలీసు కమిషనర్గా వీసీ సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్పై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. "దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం హైదరాబాద్. ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య డ్రగ్స్. దీనిపై ఉక్కుపాదం మోపుతాం. డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుని ముందుకెళ్తాం. అవసరమైతే మరింత సిబ్బందిని కేటాయించి చర్యలు తీసుకుంటాం" అని పేర్కొన్నారు.

# 60 కిలోమీటర్ల వరకు టోల్ రుసుము చెల్లించవద్దు.




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

మీ ఇంటి నుండి 60 కిలోమీటర్ల దూరం లో ఉన్న ఏ టోల్ గేట్ వద్ద రుసుము చెల్లించవద్దు. మీ ఆధార్ కార్డ్ చూపిస్తే చాలు ఫ్రీగా టోల్ గేట్ దాటవచ్చు. ఇది కేంద్ర ప్రభుత్వ ఆదేశం. అందరూ తప్పకుండా షేర్ చెయ్యండి.

# 40 లక్షల విలువైన నోటు పుస్తకాలు పెన్నులు విరాళం

## విద్యార్థులకు పంపిణీ చేసిన నారా లోకేష్




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ పథకానికి హైదరాబాద్‌కు చెందిన కేఎల్ఎస్ఆర్ ఇన్ ఫ్రాటెక్ లిమిటెడ్ సుమారు 40 లక్షల విలువైన నోట్ పుస్తకాలు, పెన్నులను విరాళంగా అందించింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే నోట్ పుస్తకాల పంపిణీని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్‌తో పాటు కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రా టెక్ లిమిటెడ్ ఎండీ కేఎల్ శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ కే.ప్రీతమ్ రెడ్డి, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# రూపాయికే ఇళ్ల అనుమతులు ప్రభుత్వ కీలక నిర్ణయం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

1. పేద, మధ్య తరగతి ప్రజలకు ఇళ్ల నిర్మాణ అనుమతులపై భారీ సడలింపు ఇచ్చింది ప్రభుత్వం.
2. 50 చ.గజాలలోపే నిర్మాణాలకు బిల్డింగ్ ఫీజు కేవలం ఒక రూపాయి మాత్రమే.
3. మిగిలిన సంబంధిత చార్జీలు తీసుకోరని స్పష్టంగా ప్రకటించారు.
4. నగర, పట్టణాల్లో పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఈ సౌకర్యం వర్తిస్తుంది

ఫీజుల తగ్గింపు వివరాలు

1. ఇళ్ల నిర్మాణ అనుమతుల బిల్డింగ్ ఫీజులో భారీ తగ్గింపు చేశారు.
2. రాష్ట్రంలో 123 నగర స్థానిక సంస్థలు, 35 పట్టణ మున్సిపాలిటీలకు ఈ విధానం వర్తిస్తుంది.
3. ఇళ్ల నిర్మాణాల ద్వారా వచ్చే రూ.1500 కోట్ల బిల్డింగ్ ఫీజు ఆదాయం తగ్గనుంది.
4. మధ్య తరగతి, పేదల ఇళ్లకు 25%-30% వరకు ఫీజు తగ్గింపు చేశారు.
5. రెండోసారి ఇళ్ల నిర్మాణంలో ఫీజు రూ.3గా నిర్ణయించారు.

అమలు నియమాలు

1. 50 చ.గజాల లోపు ఇళ్ల నిర్మాణానికి మినహాయింపు ఇచ్చారు.
2. ఇలాంటి నిర్మాణాలకు ఎటువంటి ధ్రువీకరణ అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.
3. ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ఇతర చార్జీలను కూడా ప్రభుత్వం నిర్ధారించింది.
4. 60 చ.గజాల స్థలం ఉన్నా, అందులో 50 గజాలు ఉపయోగిస్తే రూల్స్ వర్తించవు.
5. ఈ నిర్ణయం పై ఎటువంటి ప్రశ్నలు లేవని ప్రభుత్వం పేర్కొంది.

# కరూర్ తొక్కిసలాట ఘటనపై టీవీకే చీఫ్ విజయ్ దళపతి ఫస్ట్ రియాక్షన్.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

నా జీవితంలో ఇంతటి బాధాకరమైన రోజు వస్తుందని ఊహించలేదు తొక్కిసలాట ఘటనలో 41 మంది చనిపోవడం తీవ్రంగా కలిచివేసింది ఈ దుర్ఘటన జరగకుండా ఉండాల్సింది నా గుండె ముక్కలైంది, మాటలు రావట్లేదు త్వరలో మృతుల కుటుంబీకులను, బాధితులను పరామర్శిస్తాను కరూర్ తొక్కిసలాట ఘటనలో నిజానిజాలు త్వరలోనే బయటపడతాయి ....- విజయ్

# హైదరాబాద్లో తెలుగు తల్లి ఫ్లైఓవర్ పేరును తెలంగాణ తల్లి ఫ్లైఓవర్గా మార్పు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

హైదరాబాద్లోని తెలుగు తల్లి ఫ్లైఓవర్ను మంగళవారం, సెప్టెంబర్ 30న అధికారికంగా తెలంగాణ తల్లి ఫ్లైఓవర్గా పేరు మార్చారు. సెప్టెంబర్ 24న, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జి హెచ్ ఎం సి) స్టాండింగ్ కమిటీ ఫ్లైఓవర్ పేరు మార్చాలని ప్రతిపాదించింది. తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ లోయర్ ట్యాంక్ బండ్ నుంచి సెక్రటేరియట్ను కలుపుతుందిది

# మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణపై వైసిపి నిరసన

**నివాస్ న్యూస్ ప్రతినిధి** : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను టిడిపి కూటమి ప్రభుత్వం తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైసిపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించి, అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. ఏలూరు జిల్లాలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్ ఆధ్వర్యంలో ఏలూరు పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. భీమవరం జిల్లా పెనుమంట్రలో వైసిపి ఆచంట నియోజకవర్గ ఎస్సి సెల్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం మార్టేరు సెంటర్‌లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నరసాపురం అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. కడప, అన్నమయ్య జిల్లా కేంద్రాల్లోని అంబేద్కర్ విగ్రహాల ఎదుట నిరసన తెలిపారు. కర్నూలు జిల్లా నంద్యాల పట్టణం బొమ్మల సత్రం కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నెల్లూరు జిల్లాలో నెల్లూరు అర్బన్ విఆర్‌సి సెంటర్ వద్ద గల అంబేద్కర్ బొమ్మ సర్కిల్‌లో నిరసన తెలిపి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఎస్సి సెల్ నేతలతో కలిసి వైసిపి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు సిటీ ఇన్‌ఛార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ మురళీధర్, నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్ ఆనం విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను ఖండించారు. చిత్తూరు జిల్లా చిత్తూరు నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నగరిలో మాజీ మంత్రి రోజా ఆధ్వర్యంలో, ఎస్ఆర్‌పురం, జీడీ నెల్లూరు మండలాల్లో మాజీ డిప్యూటి సిఎం కళత్తూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో, పుంగనూరు, వి కోట మండలాల్లో వైసిపి నాయకులు నిరసనలు తెలిపారు.

# టెట్ కేసులో సుప్రీంలో ఎస్‌టిఎఫ్ఐ రివ్యూ పిటిషన్

అమరావతి బ్యూరో : టెట్ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్‌ను స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) పక్షాన జాతీయ ప్రధాన కార్యదర్శి చావ రవి పేరిట న్యాయవాది సుభాష్ చంద్రబోస్ దాఖలు చేశారని యుటిఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఐదేళ్ల తర్వాత ఉద్యోగ విరమణ పొందే ఉపాధ్యాయులందరూ సర్వీసులో కొనసాగాలంటే తప్పనిసరిగా రెండేళ్లలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఉత్తీర్ణులు కావాలని లేదా ఉద్యోగం నుంచి రిటైర్ కావాలని, ఐదేళ్లలోపు సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులు కూడా ప్రమోషన్ కావాలంటే టెట్ పాస్ కావాల్సిందేనంటూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించాలని రివ్యూ పిటిషన్ దాఖలు చేశారని తెలిపారు.

# అక్టోబర్ 2న మాంసం దుకాణాలు బంద్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

దసరా పండుగ, గాంధీ జయంతి నేపథ్యంలో జీహెచ్ఎంసీ పరిధిలో అక్టోబర్ 2న మాంసం దుకాణాలు బంద్ ఆ రోజున మాంసం షాపులు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసిన జీహెచ్ఎంసీ అధికారులు.

# ఏపీ లిక్కర్ కేసులో - 2 సత్యప్రసాద్ కి బిగుస్తున్న ఉచ్చు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

వైసీపీ హయాంలో స్పెషల్ ఆఫీసర్ గా పనిచేసిన సత్యప్రసాద్. విజిలెన్స్ నివేదిక ఆధారంగా సత్యప్రసాద్? పై చర్యలకు సిట్ యాక్షన్. ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసిన సిట్.. సత్యప్రసాద్?పై ఈనెల 16న జీవో ఇచ్చిన ప్రభుత్వం. లిక్కర్ స్కామ్?లో సత్యప్రసాద్ పాత్రపై నివేదిక ఇచ్చిన విజిలెన్స్.

# విశాఖలో స్పా ముసుగులో దర్జాగా వ్యభిచారం.



**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

సీతమ్మధారలోని సాయి స్టార్ బ్యూటీ సెలూన్ అండ్ స్పా వ్యభిచారం నిర్వహిస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు. ముగ్గురు యువతులు, ఓ విటుడు, రిసెప్షనిస్ట్ అరెస్టు.

# చైతన్యానంద ఫోన్లో అనేక మంది మహిళల సోషల్ మీడియా ప్రొఫైల్ చిత్రాల స్క్రీన్షాట్లు లభ్యం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

లైంగిక వేధింపుల నిందితుడు చైతన్యానంద సరస్వతి మొబైల్ ఫోన్లో పలువురు ఎయిర్ హోస్టెస్లతో ఉన్న చిత్రాలు, అనేక మంది మహిళలతో చాట్లను స్వాధీనం చేసుకున్నారు. అతని ఫోన్లో అనేక మంది మహిళల సోషల్ మీడియా ప్రొఫైల్ చిత్రాల స్క్రీన్షాట్లను కూడా పోలీసులు కనుగొన్నారు. విచారణ సమయంలో చైతన్యానంద సహకరించడం లేదని, దర్యాప్తు అధికారులకు తప్పుడు సమాచారం అందిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయిది

# డీలక్స్ బస్సులో ఉచిత టికెట్ ఇవ్వాలి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

కొత్తగూడెంలో మహిళా ప్రయాణికురాల హల్చల్ మణుగూరు నుండి ఖమ్మం వెళ్తున్న బస్సు లో గొడవకు దిగువ మహిళా ప్రయాణికురాలు డీలక్స్ బస్సు లో ఉచిత టికెట్ ఇవ్వమని కండక్టర్తో వాగ్వివాదం బస్సు కిందకి వెళ్లే ప్రయత్నం చేసిన ప్రయాణికురాలు మహిళకు నచ్చజెప్పి పంపించిన పోలీసులు.

# బతుకమ్మ విగ్రహం ఆవిష్కరించిన కుంజా సూర్య





**ములుగు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

30-09-2025 నాడు ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో తెలంగాణ ఆడపడుచులు ఎంతో సంతోషంగా సంప్రదాయంగా జరుపుకునే బతుకమ్మ విగ్రహం గ్రామంలో ఏర్పాటు చేయగా ఈ రోజు రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క కుమారుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య పాల్గొని విగ్రహం ఆవిష్కరించారు,అదే గ్రామంలో డప్పు కళాకారులకు డప్పులు అందచేసారులి ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నూనెటి శ్యామ్, మాజీ సర్పంచ్ సాంబయ్య,సదయ్య,సుమ,నారాయణ,రాజేష్,తిరుపతి,శ్రీకాంత్,రాజు,శ్రీను,తరుణ్,నాగభూషణం, సారయ్య, మధు,శ్రీను, ఓం ప్రకాష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇంటి స్థలం అమ్మేందుకు రూ.500 కూపన్లతో లక్కీడ్రా పెట్టిన యాదాద్రి జిల్లా వాసి






**యాదాద్రి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30**

యాదాద్రి జిల్లా చౌటుప్పల్లో రేకుల గదితో సహా 66 గజాల స్థలం అమ్ముడుపోవడం లేదని యజమాని లక్కీడ్రా పద్ధతి పెట్టారు. కొనుగోలుకు ఆసక్తి ఉన్నవారు రూ.500తో కూపన్ కొని లక్కీడ్రాలో పాల్గొనాలన్నారు. "మార్కెట్ ధర ప్రకారం ఈ స్థలం విలువ రూ.16 లక్షలు ఉంటుంది. 3,000 కూపన్లు ముద్రించా. వాటిని కొన్న వారు దానిపై తమ వివరాలు రాసి ఆ ఇంటి వద్ద పెట్టిన డబ్బాలో వేయాలి. నవంబరు 2న లక్కీడ్రా తీస్తా," అని ఆయన చెప్పారు

# సీఎం వచ్చిన నీ ఇంటి తాళం ఇవ్వను వడ్డీ వ్యాపారస్తుడు హల్చల్




తిరుపతి జిల్లా, కమలాపురం సెప్టెంబర్ 30 తిరుపతి జిల్లా కమలాపురంలో వడ్డీ వ్యాపారస్తుడు హల్చల్. సీఎం చంద్రబాబు " వచ్చిన నీ ఇంటి తాళాలు నీకు ఇవ్వను అంటు వృధా మహిళా పై దాడి. 20 రూపాయలు వడ్డీతో ' వృధా మహిళా ఇల్లు లాగేసుకొని వడ్డీ వ్యాపారస్తుడు హల్చల్. సీఎం కైన చెప్పుకో, పోలీసులకైన చెప్పుకో అంటు మహిళా పై దాడి.ఏకంగా ఈ ఘటన పై ఎమ్మెల్యే స్పందించిన కూడా పట్టించుకోని పరిస్థితి.ఆ వృధా మహిళానీ చంపేస్తాం అంటు వడ్డీ వ్యాపారస్తుడు హల్చల్. ఆ వృధా మహిళా ఇల్లు వారం రోజుల్లో లాగేసుకుంటాను అంటు ఆమె పై దాడి. ఈ 20 రూపాయలు వడ్డీ వ్యాపారస్తుడు పై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయించిన ఫలితం శూన్యం. ఏకంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వచ్చిన ఇంటి తాళాలు ఇవ్వను అంటు వ్యాఖ్యలు వైరల్.

# సర్పంచ్ అభ్యర్థులు డబ్బులు ఖర్చు పెట్టకండి ఈ ఎన్నికలు ఇప్పుడే ఉండక పోవచ్చు

**హైదరాబాద్ నివాస్ సెప్టెంబర్ 30**



తొందరపడి దసరాకు దావత్లు ఇవ్వకండి స్థానిక ఎన్నికలపై బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు లీగల్గా చెల్లుబాటు కాని ఎన్నికలతో జాగ్రత్తగా ఉండాలి ఇది రాజ్యాంగబద్ధంగా లేదని కోర్టు కొట్టేస్తే పరిస్థితి ఏంటి ? మహారాష్ట్ర తరహాలో ఎన్నికలు చెల్లుబాటు కాకపోతే పరిస్థితి ఏంటి ?బీసీలకు 42% రిజర్వేషన్ల పేరుతో రేవంత్ సర్కార్ డ్రామాలు ఆడుతుంది మహారాష్ట్రలో స్థానిక ఎన్నికలు జరిగిన తర్వాత హైకోర్టు ఎన్నికలు రద్దు చేసింది.. ఎన్నికల్లో ఖర్చుపెట్టిన అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారు - బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్....

# మన బతుకమ్మకు గిన్నిస్ వరల్డ్ రికార్డు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్30**



సరూర్ నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం రెండు గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డులు సాధించింది, సరూర్ నగర్ స్టేడియంలో సోమవారం రాత్రి బతుకమ్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 63 అడుగుల ఎత్తున భారీ బతకమ్మ ను ఏర్పాటు చేశారు.

30-40 మంది కలిసినా ఎత్తలేనంత బరువుగల బతుకమ్మ! ఆ బతుకమ్మ ఎత్తు 63.11 అడుగులు. వెడల్పు 36 అడుగులు. ఇంతటి భారీ బతుకమ్మను పేర్చేందుకు 10.7 టన్నుల మేర వివిధ రకాల పూలను ఉపయోగించారు. 300 మంది మూడు రోజుల పాటు శ్రమించి ఈ మెగా బతుకమ్మను రూపొందించారు.

11 స్టేజీలుగా పేర్చిన ఈ మహా బతుకమ్మ కోసం తొమ్మిది రకాల పూలను వాడారు. ఎల్బీనగర్లోని సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో సోమవారం 'మన బతుకమ్మ' ఉత్సవాల్లో భాగంగా ఈ బతుకమ్మ స్థానికులను ఔరా అనిపించింది. కార్యక్రమంలో 10వేల మంది మహిళలు పాల్గొన్నారు.

ఈ మహా బతుకమ్మ చుట్టూ 1354 మంది మహిళలు కొన్ని వరుసలు గా చేరి బతుకమ్మ ఆడిపా డారు. మరి.. ఇంతటి భారీ బతుకమ్మను పేర్చడం, ఇంతపెద్ద సంఖ్యలో మహిళలు ఆడిపాడటం మామూలు విషయమా? గిన్నిస్ అధికారులే అచ్చెరువొంది..

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ సంస్థ ప్రతినిధి స్వప్నిల్ ఈ వేడుకను వీక్షించారు. గతంలో 36.08 అడుగుల ఎత్తున్న బతుకమ్మ చుట్టూ 474 మంది చేరి ఆడారని.. ఆ రికార్డును ఈ మహా బతుకమ్మ బద్దలు కొట్టిం దని స్వప్నిల్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, ప్రజాగాయకు రాలు విమలక్క, సాంస్కృతిక సారథి చైర్పర్సన్ వెన్నెల విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.భారీ ఎత్తుతో కూడిన బతుకమ్మ, భారీ సంఖ్యలో మహిళలు ఆడిపాడటానికి సంబంధించి రికార్డు పత్రాలను గిన్నిస్ ప్రతినిధి మంత్రులకు అందజేశారు.

విమలక్క, ప్రముఖ సినీ గాయని గీత తమ గాత్రంతో ఆకట్టుకున్నారు. వేడుకల్లో మిస్ వరల్డ్, థాయ్ అమ్మాయి ఓపెల్ సుచాట చువాంగ్శ్రీ, మిస్ అమెరికా, మిస్ ఏషియా, మిస్ యూరప్, మిస్ కరేబియన్, మిస్ అర్జెంటీనా పాల్గొని సందడి చేశారు.

# ప్రజలు కోరుకుంటే పార్టీ పెడతాకవిత

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 30 తెలంగాణ లండన్ లో బతుకమ్మ వేడుకల్లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అవసరం, సందర్భం వచ్చినప్పుడు ప్రజలు కోరుకుంటే పార్టీ పెడతామని అభిమానులతో అన్నారు. తనను బి ఆర్ ఎస్ వద్దనుకుంది కాబట్టే ఆ పార్టీ ఇచ్చిన పదవిని వదులుకున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పై విమర్శలు చేశారు. తన రాజీనామాను ఇంకా మండలి ఛైర్మన్ ఆమోదించలేదని, ఇది కాంగ్రెస్ పాలిటిక్స్ లో ఒక భాగం కావచ్చని కవిత అనుమానం వ్యక్తం చేశారు.



# హైదరాబాద్ యువకుని అవయవదానం

మంగళగిరి :నివాస్ న్యూస్ ప్రతినిధి బ్రెయిన్ డెడ్ అయిన హైదరాబాద్ యువకుని అవయవదానం ఇద్దరికి కొత్త జీవితాన్నిచ్చింది. హైదరాబాద్లోని యూసఫ్గూడకు చెందిన ఐ.నాగేంద్రకుమార్ (21) మెదడులో రక్తనాళం పగిలిపోవడంతో గతనెల 25న మంగళగిరి ఎయిమ్స్లో చేర్చారు. అప్పటి నుండి వైద్య పరంగా ఎన్ని ప్రయత్నాలు చేసినా సఫలం కాకపోవడంతో బ్రెయిన్ స్టెమ్ డెడ్గా వైద్యులు సోమవారం ప్రకటించారు. అవయవదానం గురించి నాగేంద్ర కుమార్ తల్లిదండ్రులు తల్లిదండ్రులతో వైద్యులు మాట్లాడగా అనుమతించారు. దీంతో మంగళవారం రెండు మూత్రపిండాలను ఎయిమ్స్లోని ఇద్దరికి, కాలేయాన్ని మార్పిడి కోసం గుంటూరులోని ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్కు అందించారు. అవసరమైన వారికి అమర్చడం కోసం కార్నియాలను విజయవాడలోని ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్లో నిల్వకు తరలించారు. కాగా ఎయిమ్స్లో ఇది మూడో అవయవదానంగా వైద్యులు పేర్కొన్నారు.